
**ఈవారం కథ**



# ఇలవేలుపులు

## వక్లమూడి ప్రభావతీ దేవి

ఓమ్ ధాతా పురస్తా ద్యముదాజ
హార
శక్రః ప్రవిద్వాన్ ప్రదిసశ్చతస్రః

ప్రధానార్చకుని మంత్రోచ్చారణ శ్రవణానందకరంగా, ఉచ్చైర్నాదంతో విన వస్తోంది. ఇంకా నలుగురు అర్చకులు గొంతు కలిపి పఠిస్తున్నారు. వారి కంఠస్వరం అంత గొప్పగా లేదుగాని అందరూ కలసి

చదువుతుండేప్పటికి ఏదో తెలియని పులకింత నాలో కలిగింది. అనర్గళంగా, లయాత్మకంగా సాగే వారి పఠనా చాతుర్యానికి ముగ్ధురాలిన య్యాను. వేద మంత్రోచ్చారణలోనే ఉందేమో ఆ పారవశ్యాన్ని కలిగించే మహత్తర శక్తి.

సామాన్యుల మనసులను సైతం ఆకట్టుకుంటుందా శైలి. భగవత్సాన్నిధ్యం పొందిన ఆనందాతిశయంలో ముంచెత్తే చేతనా చేతనావస్థ కలీతమైన ఒక ఉద్విగ్నతకు మనుషుల్ని లోనుచేసే శక్తి ఆ నాద శ్రవ్యతకు వుంది.

దీని వెనుక ఎంతటి సృజనాత్మక మేధస్సు, అవిశ్రాంత కృషి వున్నాయో అనే జిజ్ఞాసకు లోనయ్యాను.

"ఆ వరలక్ష్మీ! ఇటురా" అన్న పిలుపు దగ్గరలోనే వినవస్తే అటు చూశాను. ఎవరో దంపతులు "ప్రత్యేక మంత్ర పుష్పార్చనకు టిక్కెట్టు కొన్నాం. ఇదిగో" అంటూ ఎదురుగా వున్న పూజారి చేతిలో దాన్నుంచి లోపలకు వచ్చారు. మాకెదురుగా అవతలి వైపున నిలబడ్డారు.

"మనూ, ఇలా ముందుకురా" అంటూ పిల్లవాణ్ణి ముందుకు నెట్టి నిలబెట్టారు. ఉన్నది ముగ్గురైనా అటు వైపునున్న వరుసంతా ఆక్రమించారు. చాలా సరంజామా వుంది వారివెంట.

పిల్లవాడి చేతిలో పెద్ద బుట్ట. మోయలేక అవస్థ పడుతున్నాడు. దాన్నిండా కొబ్బరి కాయలు, పళ్ళు, పూలు, అగరొత్తులు.

ఇంతంత బుగ్గలతో నుదుటి మీద పడే క్రాపుతో ఏడెనిమిదేళ్ళుంటాయేమో పిల్లవాడు ముద్దుగా ఉన్నాడు. అతని చేతిలో బుట్ట అందుకున్న పూజారి అవన్నీ తీసి లోపల పెట్టి ఖాళీ బుట్ట తిరిగి ఇచ్చేశాడు.

ఆ ప్రక్కనే వున్న ఆమె–ఆ వరలక్ష్మి–చేతిలో పూలసెజ్జ. అందులో కొత్త పట్టుచీర. పసుపు పచ్చని పూలతో విరబూసిన తంగేదు చెట్టు అందాన్ని నిండుదనాన్నీ సంతరించుకుని పచ్చగా మెరిసిపోతున్న ఆ చీరను దేవికి సమర్పించింది.

చివరగా భర్త రెండు చేతులూ చాలనంత పొడవుగా నిలువెత్తున వున్న, చక్కని సువాసనలు వెదజల్లుతూ దుర్గామాతలా కాంతులీనుతున్న అందాల గులాబీ దండను పూజారి కందించాడు.

ముగ్గురూ చూడముచ్చటగా వున్నారు. ఆమె తలంటుకుందేమో, కురులు కాస్త రేగి నిండుదనాన్నిస్తున్నాయి. పెద్ద కుంకుమ బొట్టు.

ఏదో మొక్కు తీర్చుకుంటున్నట్లున్నది చూడబోతే. దైవానుగ్రహ సంప్రాప్త తృప్తి ఆమె ముఖంలో నిండివుంది. భర్త వెనుకకు సర్దుకుని తన మనూని, వరాన్ని చూసుకుంటూ భక్తి శ్రద్ధలతో చేతులు జోడించి అమ్మవారి దృష్టిలో పడేట్టు నిలబడి ఉన్నాడు.

"నారాయణ పరో జ్యోతిరాత్మా నారాయణః పరః
నారాయణం పరంబ్రహ్మ తత్త్వం నారాయణః పరః

మంత్రోచ్చారణ కొనసాగుతోంది. మావారు 'మనూ' అని పిలవబడిన కుర్రవాడివైపే చూస్తున్నారు.

వాడి ముఖంలో సంభ్రమం, జిజ్ఞాస ఈయనకు బాగా కుతూహలం కలిగిస్తున్నట్టున్నాయి. కాసేపు అమ్మవారివైపు, అర్చకుల వైపు, తాము తెచ్చిన కానుకల వైపు, మధ్య మధ్యలో ఎదురు వరుసలో వున్న మా వైపు చూస్తున్నాడు పిల్లవాడు. అంతలో ఏదో తప్పు చేస్తున్నాననుకున్నాడేమో కళ్ళు మూసికొని చిన్న చేతులను జాగ్రత్తగా జోడించాడు. మళ్ళీ గుర్తుకు వచ్చిందేమో తన్నే పరిశీలిస్తున్న మావారివైపు కళ్ళు తెరిచి చూశాడు. పలకరింపుగా చిరునవ్వు నవ్వారీయన. దేవి సమక్షం అలాంటి సంకేతాలకు స్థానం కాదన్నట్టుగా సీరియస్‌గా ముఖం తిప్పుకుని కళ్ళు మూసుకున్నాడు.


ఇవన్నీ నా దృష్టిలో పడుతూనే వున్నాయి. ఆ కరుణామయిపై ధ్యాస నిలపనున్నట్టుగా నేను కూడా ఈయన్ని మోచేతితో తాటించాను.

"ఎంత సేపండీ టికెట్టు కొనుక్కున్న వాళ్ళం మేమిలాగే నిలబడాలా" అడ్డంగా వున్న గొలుసును చూస్తూ బైట క్యూలో వున్న వాళ్ళు అరుస్తున్నారు.

"ఏం కాసేపు ఆగలేవా?" దేవాలయం తాలూకు అటెండరు గదమాయింపు. అసలే పర్వదినాలు, సెలవులు. కాస్త పుణ్యం మూటగట్టుకుందామని ప్రతివారికీ సహజమైన ఆరాటం. జనం విపరీతంగా వచ్చారు. బారులు తీరిన క్యూలు.

ఏ టికెట్టూ కొనని వారి పని కొంతలో కొంత నయం. దూరంనుంచైనా ధర్మ దర్శనంతో సంతృప్తిపడి వెళ్తున్నారు. కొద్ది గంటలు క్యూలో నిలబడిన శ్రమకు ఫలితం దక్కిందని.


అదృష్ట వశాత్తూ మాకు మాత్రం ఈ బెడద



## పోస్ట్‌లో వేస్తే....

వర్షంలో పోస్ట్‌మేన్ తడుస్తూ తెచ్చి ఉత్తరం ఇచ్చాడు. ఇది చూసి ఆ ఇంటికొచ్చిన ఒక పల్లెటూరి అతిథి పోస్ట్‌మెన్‌తో, "ఇంత వర్షంలో తడుస్తూ ఈ ఉత్తరం ఎందుకు తీసుకొచ్చావ్, పోస్టులో వేసేస్తే నీకీ బాధ తప్పేది కదా!" అన్నాడు.

— ఎస్.జె.జగదీష్






## మనోవర్తి

"నీ భార్యకు మనోవర్తిగా నెలకి ఐదొందలు మంజూరు చెయ్యాలనుకుంటున్నాను" అన్నాడు జడ్జి.

"థాంక్స్! నేను కూడా కొద్దో గొప్పో ఇస్తానులెండి" అన్నాడు వంశీ.

—పి.సురేష్‌కుమార్



## మరి ఎలా?

నీకు పుస్తకాలు ఇవ్వకూడదు. ఈ విధంగానా చించి ఇచ్చేది?" కోపంగా అడిగింది శ్రీదేవి.

"సారీనే! ఇంకెలా చించాలో నాకు తెలీదే!" బాధగా చెప్పింది కవిత.

— భూక్యా గోపీనాయక్

లేదు. రాచ మర్యాదలు జరుగుతున్నాయి.

మావారు ఉదయాన్నే లేపి "ఇదిగో...ఒక్కసారి కూడా గుడికి తీసికెళ్ళలేదని సతాయిస్తున్నావు గదా. ఈ రోజు అమ్మవారి దర్శనం ఎంచక్కా చేసుకుందువుగాని. నీ జన్మ ధన్యమైపోతుంది. పద" అంటుంటే 'ఇదేం విచిత్రం. నేనింకా కలగనటం లేదుగదా' అని విస్తుబోయాను.

"గుడికెళ్దామండీ' అని నేనెప్పుడైనా ధైర్యంచేసి అంటే, 'ఎందుకే పిచ్చిదానా, ఆ రద్దీలో అలా ఏటి ఒడ్డుకు వెళ్ళి ఆ నీరెండలో ఇసుకలో కూర్చుందాం పద. కామా ఫులుస్టాపు ల్లేకుండా నువ్వు చెప్పే కబుర్లన్నీ వింటాను కదా'' అని నది వైపుకు దారి తీస్తారు.

అసలు ఏ పుణ్యక్షేత్రానికయినా వెళ్దామంటే పడనివ్వరు. "అలాగే, అలాగే. తప్పకుండా..." అంటూ రుగానీ ఏదో సాకులు చెప్పి కాలం గడిపేస్తారు.

మా పెళ్ళవగానే తిరుపతి వెళ్దామన్నాను. "నాకే గదా పెళ్ళయిందని ప్రదర్శించుకోవాలా" అన్నారు. ఉలిక్కిపడి ఆయన ముఖంలోకి చూశాను. నవ్వుతున్నారు. ఆ నవ్వులో ఏమాత్రం వ్యంగ్యం లేదు.

"అవును. నాకే గదా మీతో పెళ్ళయింది" అన్నాను. హాయిగా నవ్వేసి నావైపు చేతులు జాచారు. ఏ క్షణంలో ఆయన్ని చూశానో, ఎప్పుడు మనసులో చోటు చేసుకున్నారో, ఇప్పుడు జీవితంలో కూడా చోటు చేసుకున్నారు. ఆ తృప్తితో భగవంతునికి కృతజ్ఞతలు చెప్పకోవాలనుకోవటం తప్పా అనిపించింది.


"అసలు దేవుడంటే మీకు నమ్మకం లేదా"

"ఎందుకు లేదూ? కానీ 'వీళ్ళింకా రాలేదేమిటి కానుకలు తీసికొనీ' అని మన కోసం చూస్తూ కూర్చోలేదులే ఆయన. మనకు తీరికైన వేళ వెళ్దాం."

"ఇపుడేమంత పనులున్నాయి?"

"ఇంకా నయం! మూడు రోజులు సెలవులొస్తున్నాయి. మరో మూడు రోజులు సెలవు పెట్టాను.

ఆ సెక్సీ ప్రొఫెషనల్లు!



*కొత్తగా రెడీమేడ్ బట్టల బిజినెస్ మొదలెట్టిన ఓ కంపెనీ బోర్డు మీటింగ్ జరుగుతోంది. సేల్స్ డైరెక్టరైన దాసు ఇలా అన్నాడు.

"మనం ప్రవేశ పెట్టబోయే టీ షర్టులకి దక్షిణాదిలోకన్నా నార్త్‌లో గట్టి డిమాండ్ వుంటుందని మా సేల్స్ డిపార్ట్‌మెంట్ రీసెర్చ్‌లో కనుక్కొంది. ఎందుకంటే దక్షిణాది వాళ్ళు ప్రధానంగా కాఫీ ప్రియులు కదా!"

— ఎస్.హన్మంతరావు

శుక్రవారం బయలుదేరి మనం వైజాగ్ వెళ్తున్నాం" అన్నారు.

తిరుపతంటే వైజాగంటారేమిటా అని విస్తుబోయాను. కాని ఆ వారం రోజులు జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని రోజులు.

డాల్ఫిన్స్ నోస్ ఎక్కి క్రింద సముద్రంలోకి చూస్తుంటే ఒళ్ళు ఝల్లుమనేది.

శాంతి ఆశ్రమం దగ్గర, రామకృష్ణా మిషన్ వద్ద, సముద్ర తీరాన తనతో చేయీ చేయి కలిపి ఇసుకలో తిరుగుతుంటే మనసు పరవళ్ళు తొక్కేది.

భీమ్లీలో అయితే సరే సరి. అలల్లోకి లాక్కెళ్ళారు. ఎక్కడ నీళ్ళలో మునిగిపోతానో అని చచ్చేంత భయంతో ఉక్కిరి బిక్కిరయాను. బలమైన తన చేతిని గట్టిగా పట్టుకుని వదిలేదాన్ని కాదు. ఇప్పుడు తల్చుకుంటే ఎంత నవ్వో. ఎంత ఆనందమో.

చివరకు అరకు లోయలో ప్రకృతిలో అణువణువూ లీనమైపోయినట్లనిపించింది. చండీదాసుగారి గీత నాలో ఆవహించిందా అన్నంత కేరింతలతో చిన్న పిల్లనైపోయి పరుగెత్తాను.

తిరుపతి వెళ్ళ లేదనే దిగులు పోలేదు. ఒక శివరాత్రికి "ఏమండీ శివరాత్రికి శ్రీశైలం వెళ్దామండీ" అన్నాను.

"ఏం ఆ తిరణాల జనాలను చూడాలని వుందా? ఆ తోపులాటల్లో, తన్నులాటల్లో మల్లికార్జునుణ్ణి దర్శించుకుంటేగాని పుణ్యం రాదా" అన్నారు. నా మనసు చివుక్కుమంది.

చాలారోజుల తరువాత ఆయన స్నేహితుడొకాయన ఫామిలీతో శ్రీశైలం వెళ్ళే ప్రోగ్రామ్ ఫిక్స్‌చేసి మమ్మల్ని కూడ వాళ్ళ కారులో ఎక్కించుకొని తీసుకు వెళ్ళారు. ఆ ఘాట్ రోడ్డులో ఎక్కడ బావుందనిపిస్తే అక్కడ దిగి కాసేపు కూర్చుని కాఫీ సిప్‌చేస్తూ ప్రకృతి శోభను కనులారా తిలకిస్తూ, కబుర్లు చెప్పకుంటూ మెల్లగా మా ఇష్టం వచ్చినట్టు చేరుకున్నాం. జనం ఎక్కువగా లేరు. మంచి గెస్ట్ హౌస్ దొరికింది. తనివితీరా పూజలవీ నిర్వర్తించుకుని వచ్చాం. చాలా బావుందా ట్రిప్ కూడ.

తర్వాత్తర్వాత నాకర్థమైంది ఈ మనిషి తిక్క ఏమిటో. హాయిగా ఎంజాయ్ చేసే ట్రిప్స్ కావాలి. మొక్కుల కోసం ఇబ్బందులకు లోనయ్యే ప్రయాణాల్తో ఎక్కువ రద్దీగా వుండే జన సందోహాల మధ్య తిరగటమంటే గిట్టదు.

కాని ఈ రోజు తద్విరుద్ధం. ఇవాళ ఇదేమి చోద్యమబ్బా అనుకుంటూండగానే బుర్రలో లైటు వెలిగింది. రాత్రి అర్ధరాత్రి దాటాక వచ్చి అడక్కపోయినా చెప్పిన సాకు–మా ఫ్రెండ్ ఎండోమెంటు మినిస్టరయ్యాడు గదా. వాడొచ్చాడు. స్టేట్ గెస్ట్ హౌస్‌లో దిగాడు. అందుకాలస్యమైంది–అని.

ఇప్పుడా మిత్రుని హోదా ప్రదర్శనను పంచుకోవాలని కాబోలు. సరే ఎన్నాళ్ళుగానో నా మనసులో వున్న కోరిక తీరుతుంది గదాని బయలుదేరాను.

పట్టు చీరలో ముస్తాబైన నన్ను చూసి మావారొక చిరునవ్వు నవ్వారు. "ఏ నది వైపుకో వెళ్దామంటే పాత చీరొకటి తగిలించుకుని తయారవుతావు పని




## ఏ జబ్బు

"డాక్టర్ దయచేసి నన్ను పరీక్షించి నా రోగానికి చికిత్స చేయండి. అదేం మాయ రోగమో... ఎప్పుడూ నాకు నా కళ్ళజోడు కనబడి చావదు. అదెక్కడ పెట్టానో గుర్తుకు రాక ఛస్తున్నాననుకో..," చెప్పాడు పేషెంట్.

"ఇంతకీ నీ కున్న జాడ్యం... మతిమరుపా లేక దృష్టి లోపమా?... దేనికి చికిత్స చేయాలి?" అడిగాడు డాక్టర్.

–భోధిశ్రీ




## బాబోయ్.. ఆహ్వానం లేకుండా రాకండి!

గ్రీకు రాజు ఇండియా సందర్శనానికి వచ్చారు. అప్పటి రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ ఆయనకి స్వాగతం చెప్తూ "గ్రీకు రాజ్యాధినేత ఇండియా రావడం ప్రథమం. మీకు స్వాగతం. అఫ్‌కోర్స్–ఆహ్వానించకుండా పూర్వం అలెగ్జాండర్ వచ్చారు" అన్నారు.

– వీరభద్రరావ్ పమ్మి

మనిషిలా. ఇప్పడీ సింగారం, ఈ చీర ఎందుకో" అన్నట్లుందా నవ్వు. ఆయన ధోరణే అంత. నేను పట్టించుకోలేదు.

ఇంద్రకీలాద్రి రంగురంగుల విద్యుద్దీపాలంకరణలతో ధగధగ మెరిసిపోతుంటే దూరాన్నుంచే చూసి ఏదో ఉత్కంఠతో ఉక్కిరి బిక్కిరయ్యేదాన్ని. అలాంటిదివ్వాను కారులో. మినిస్టరుగారి ఖరీదైన ఎ.సి. కారు రోడ్డుపై మెత్తగా జారిపోతూంటే సహజమైన ప్రుఫ్లింత ఒకింత నాలో చోటుచేసుకుంది. బారులుతీరిన జనం. ఇసుకవేస్తే రాలనట్టున్నారు.

ప్రభుత్వపు కారులో మేమందరం దిగగానే 'మినిస్టరుగారు, మినిస్టరుగారు' అంటూ ఆలయ సిబ్బంది అంతా హడావుడిగా పరుగెత్తుకొచ్చారు. కొత్త కాబినెట్‌లో ఈ మహానుభావుడు దేవాదాయ మంత్రి. అబ్కారీ కాని, ఆదాయపు పన్నుగానీ కావాలన్నాడట. దేవాదాయమిచ్చారు. ఏదో ఒక ఆదాయం లెమ్మనుకున్నాడేమో. పెద్ద డ్రమ్ములాగా వున్న ఆయన భార్య దర్పంగా ఆయన ప్రక్క నడుస్తూంటే మేమిద్దరం వెనక ఫాలో అయ్యాం. ఆలయాంతర్భాగంలో ఒక వైపంతా మేమాక్రమించుకున్నాము. రెండో వైపున ఆ దంపతులు, పిల్లవాడు. అటు లోపలా, వెలుపలా కాకుండా నిలబడి బయట నుంచి వినబడే వాదోపవాదాలన్నీ ఆలకిస్తున్నారు మావారు.

"అసలేమిటయ్యా ఇదంతా? ప్రొద్దుటనగా టిక్కెట్టు కొనుక్కొచ్చి లైన్లో నిలబడ్డాం. ఇపుడు పది గంటలు కావస్తోంది. ముందేమో ఈవోగారు, కమీషనరు గారంటూ నిలబెట్టేశారు. ఆ తర్వాత యస్పీగారి ఫామిలీ. ఇప్పడేమో ఈ మినిస్టరు. వీళ్ళంతా గంటల తరబడి పూజలు చేయించుతారు. ఇంతంత ఖరీదు పెట్టి టికెట్లు కొన్న మేమేమో ఇలా పడిగాపులు పడాలా?"

ఇంకొంచెం వెనుకనుండి పెద్ద గొంతుతో ఎవరో అరుస్తున్నారు. "సొమ్మొకడిది సోకొకడిది అన్నట్టుంది ఈ తంతు". ఆ కామెంట్స్ అన్నింటినీ వింటూ ఆ వినోదాన్నంతా ఎంజాయ్ చేస్తున్నారు మావారు. కాస్త లోపలికి గుంజాను.

ఆచార్యులవారి కంఠస్వరం కంచుగంటలా మోగుతూనే వుంది.

అంతసేపు అమ్మవారి సన్నిధిలో వుండి, ఎంతో తృప్తిగా ఆమె దర్శనం చేసుకున్నందుకు, గోత్రనామాలతో అర్చన చేయించినందుకు నాకు ఎనలేని ఆనందం కలిగింది. అంతమంది బయట నిరీక్షిస్తుండగా వి.ఐ.పి. ట్రీట్‌మెంట్‌తో దేవాలయాంతర్భాగంలోకి వెళ్ళి అమ్మవారిని సేవించుకోవడం నిజంగా ఒక వరంగా భావించి నా మనస్సు పరవళ్ళు త్రొక్కింది.

పోన్లే, ఇన్నాళ్ళూ తీసుకురాకపోయినా ఇప్పడు సరిగ్గా దసరా సమయంలో, అందునా అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం రోజునే ఇది సిద్ధించింది. అబ్బ! ఎంతదృష్టం. జీవితంలో ఏదో గొప్ప శుభం చేకూరబోతోందన్న విశ్వాసంతో నా హృదయం పరవశించిపోతూంటే కృతజ్ఞతాభావంతో మావారి వైపు చూశాను.

ఆయనకివేమీ పట్టినట్లు లేవు. అందర్నీ పరిశీలిస్తున్నారు. సకలాలంకారశోభితయైన జగన్మాతపైని దృష్టి నిలిపే బదులు ఎవరెలా ప్రవర్తిస్తున్నదీ, వారి వదనాలలో కనించే భావాలను, వారి పాదాలను, ఆకారాలను పరిశీలిస్తున్నారు.

నేను తనవైపు చూసేటప్పటికి ఉత్సాహంతో ఒక అర్చకుని పొట్టవైపు చూపించారు. అసలే స్థూలకాయుడు. బాన పొట్ట. మంత్రోచ్చారణ సరిగా రావడంలేదు. చెమట్లు కారిపోతున్నాయి. ఆ అర్చకుని అవస్థకు నవ్వాపుకోలేకపోతున్నారు. మావైపే చూస్తున్న పిల్లవాడిక్కూడ ఆ అర్చకుని పొట్ట చూపిస్తున్నారు.

వీపుమీద చిన్నగా గిచ్చి, ఒకసారి సీరియస్‌గా చూసేటప్పటికి కాస్త తిన్నగా నిలబడ్డారు. ఇంకా నయం. "అమ్మో" అని ఒక కేక పెట్టి నా పరువు తీయలేదు.

"ఓం తద్బ్రహ్మ, ఓం తద్వాయు, ఓం తదాత్మా,
ఓం తత్సత్యం, ఓం తత్సర్వం, ఓం తత్పురోంనమః"

చేతుల్లోకి వచ్చిన రెండు కర్రల్ని చూస్తూ అర్థం కాక నిలబడిపోయారు మావారు. అవి వింజామరలండీ అన్నాను. కళ్ళకద్దుకుని తిరిగి ఇచ్చేశారు. అది చూసి 'మనూ' కిసుక్కున నవ్వాడు. ఎందుకు నవ్వాడో బోధపడకపోయినా ఈయన కూడా నవ్వారు. తన ముందు వారు వాటితో ఏం చేశారో చూడక్కర్లేదా ఈయన.

ఇంతలో కొబ్బరిచిప్పలూ, అరటిపళ్ళూ, పూలు వగైరాలతో మా దోసిళ్ళు నిండిపోయాయి.

పోన్లే వీటితో ఇంటికి పోవచ్చునని మురిసిపోతున్నారేమో. కానీ అదెంతసేపో నిలవలేదు. నాలుగడుగులు వేశామో లేదో అవన్నీ పట్టుకొని వి.ఐ.పి.లు నడవడం బావుండదు గనుక డ్రైవరు మర్యాదగా వాటన్నింటినీ అందుకున్నాడు. 'కారు దిగేప్పుడు ఇస్తాడా, ఇవ్వడా' అనే సందేహం మా వారికి కలిగింది.

అందరం బయటకు వచ్చాం. ప్రక్కనున్న మండపంలోకి దారితీశారు. అచట ఒక చక్కటి తివాచీ పరచివుంది. దానిపైని మంత్రిగారు, వారి సతీమణి ఆసీనులయ్యారు. గండపెండేరాలు, ఖరీదైన దుశ్శాలువలు ధరించిన పండిత ప్రకాండులు వారికెదురుగా కూర్చున్నారు. ఆశీర్వచనమట. ఈసారి వేదపఠనంలోని లయ ఏదో వింతగా వుంది. బొత్తిగా అర్థం కాలేదు.

చివరికి "..........సకలైశ్వర్య ఆయురారోగ్య సిద్ధిరస్తు, ఉన్నత పదవీ ప్రాప్తిరస్తు, పునర్దర్శన ప్రాప్తిరస్తు" అని ముగించారు.

అర్థ నిమీలిత నేత్రాలతో కూర్చున్న మంత్రిగార్ని చూస్తుంటే, "ముఖ్యమంత్రినయిం తరువాత తిరిగి దర్శనానికి వస్తాను...." అన్న ఊహలో తేలియాడుతున్నట్లుంది.

దంపతులిద్దరికీ పట్టువస్త్రాలిచ్చారు. మంత్రిగారి సతీమణి ముఖంలో సంతోషాతిశయం. బహుశః ఆ ఖరీదైన వస్త్రాల్ని చూసుకునేమో.

దూరంగా ఒక మూల కూర్చుని ఇదంతా చూస్తున్న నన్ను మావారు కాస్త బలంగా గుంజుతూ లేవదీశారు. బయటకు వెళ్దాం పదమన్నారు. ఆయన పట్టునుండి నా చేతిని చిరాగ్గా విడిపించుకుంటూ "ఉండండి, ఏమంత తొందర?" అని విసుక్కున్నాను.

ఆయన్లో ఏదో కంగారు.

మాతోపాటు పూజ చేయించుకున్న కుటుంబసభ్యులు అటుగా వెళ్తూ అక్కడే ఆగారు. పిల్లవాడు 'మనూ' ఉత్సాహంగా వున్నాడు. నిండుగా నవ్వుతూండే వరలక్ష్మి ప్రసన్నవదనం చూడబోయి ఉలిక్కిపడ్డాను. ఆమె కళ్ళనుండి విస్ఫులింగాలు రాలుతున్నాయనిపించింది. వాటికే శక్తి వుంటే దహించివేస్తాయి. ఆగ్రహంతో వున్న ఆమె మహిషాసురమర్దనిలా గోచరిస్తోంది.

ఆమె చూపుల ననుసరించి నేనూ అటువైపు చూశాను. అదే, అనుమానం లేదు. పొడవుగా నిలువెత్తున వున్న, చక్కని సువాసనలు వెదజల్లుతూ దుర్గామాతలా కాంతులీనుతున్న అందాల గులాబీ దండ అమాత్యులవారి కంఠాన్నలంకరించింది.

పసుపుపచ్చని పూలతో విరబూసిన తంగేడు చెట్టు అందాన్నీ, నిండుదనాన్నీ సంతరించుకుని పచ్చగా మెరిసిపోతున్న పట్టుచీర వారి సతీమణి చేతుల్లో.

ఇంక అక్కడ నిల్చోడానికి నాకూ మనస్కరించ లేదు. మా వారితోపాటే దాదాపు పరుగెత్తుతున్నట్టు నడిచి బయట కారు దగ్గరకు చేరుకున్నాను.

"పద మనం నడుచుకుంటూ వెళ్దాం. కొండ దిగుతూ కృష్ణానదిని చూస్తూ వెళ్ళొచ్చు. వాళ్ళకు కాఫీ టిఫిన్ల కార్యక్రమం వుంటుందిలే. ఈ డ్రైవరుతో చెప్పేసి మనం వెళ్ళిపోదాం" అంటూ ముందుకు దారితీశారు. ●

**లోటు**

సింగిల్ టీచర్ స్కూలు మాస్టర్‌గారొకరికి భార్య చనిపోవడంతో చాలా దిగులుపడి పై అధికారులకు సెలవు చీటి ఇలా రాశాడు.

"అయ్యా... మా ఆవిడ హఠాన్మరణం వలన నాకు వెలరోజులు సెలవు ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. ఈలోగా ఇంకెవరినైనా పంపి ఈ లోటును భర్తీ చేస్తారని భావిస్తాను.

— కె.వి.మధుసూదనరావు